అమ్మవారికి పూజలు..అన్నదానాలు

మల్లంపేట్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ,తదితరులు

జింకలవాడలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

నిజాంపేట్ జర్నలిస్ట్స్ కాలనీలో.. అన్నదాన కార్యక్రమం

మూసాపేటలో అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ రేణుకా ఎల్లమ్మ


ప్రగతినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపంలో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

ఫతేనగర్ కనకదుర్గ ఆలయంలో అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఫిరోజ్‌గూడలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య

సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో అమ్మవారికి పూజలు చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్


ఆల్విన్ కాలనీ డివిజన్ శంషీగూడ కట్ట మైసమ్మ ఆలయంలో సోమవారం ఐదోరోజు అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. శంషీగూడ పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు.
- మియాపూర్

సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్, అక్టోబర్ 7 : సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిశారు. తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు.

మియాపూర్, వివేకానందనగర్ డివిజన్ల పరిధిలోని మియాపూర్, వెంకటేశ్వరనగర్‌లలో నిర్వహించిన పూజాది కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సహా నాయకులతో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ పాల్గొన్నారు.
- మియాపూర్

గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళేశ్వరి ఆలయంలో శ్రీలలితాదేవిగా అమ్మవారు

కొండాపూర్ ప్రశాంతినగర్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో శ్రీ ధనలక్ష్మి అలంకరణలో కొలువైన అమ్మవారు
- శేరిలింగంపల్లి

సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 7 : సద్దుల బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం రంగధాముని (ఐడీఎల్) చెరువుగట్టుపై ఏర్పాట్లపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. చెరువుగట్టుపై భారీ బతుకమ్మలను నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేయాలని, కొలను పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో డీసీ రమేశ్, జలమండలి జీఎం అనిల్‌కుమార్, ఈఈ శ్రీనివాస్, డీఈ శ్రీదేవి, కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు, బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్ శివరామాంజనేయ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అర్చకులు శ్రీనాథ్ ఆలయ ప్రాంగణంలో చండీయాగం నిర్వహించారు.
- అల్లాపూర్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన సత్యవతికి రూ.1.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీని ఎమ్మెల్యే అందజేశారు.
- కేపీహెచ్‌బీ కాలనీ

పేదలకు ఆపన్నహస్తంగా సీఎం సహాయనిధి తోడ్పాటును అందిస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 114 మందికి రూ.45 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.
- కుత్బుల్లాపూర్

మాదాపూర్‌లోని శిల్పారామంలో శారీస్ ఆఫ్ ఇండియా, బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నది. లక్ష్మీ శంకర్ శిష్య బృందం కూచిపూడి, అర్చన మిశ్ర శిష్య బృందం ప్రదర్శించిన కథక్ నృత్యాలు అలరించాయి. - కొండాపూర్

జీవితాలను మార్చేందుకు ఏఐ దోహదం

మాదాపూర్, అక్టోబర్ 7: ఆరోగ్య సంరక్షణలో ఏఐ అంటే సాంకేతికత మాత్రమే కాదని, ఇది జీవితాలను సైతం మార్చడానికి సంబంధించినదని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐ బేస్డ్ అప్లికేషన్‌ను సోమవారం మంత్రి విచ్చేసి బీసీఎస్ జానకి యార్లగడ్డ, మాజీ చీఫ్ సెక్రటరీ అమిత్‌మిశ్రాతో కలిసి ఏఐ ఆధారిత బేస్డ్ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు శక్తిని ఉపయోగించడం ద్వారా రోగ నిర్ధారణను మెరుగుపర్చుకోవచ్చన్నారు.

అధ్యాపకులకు సన్మానం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి (ప్రగతినగర్)లోని వీఎన్ఆర్, వీజేఐఈటీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం 36 మంది బోధన, బోధనేతర సిబ్బందిని సన్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ సి.జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము స్థిరపడటంలో అధ్యాపకుల తోడ్పాటు ఉందన్నారు. కార్యక్రమంలో వీఎన్ఆర్, వీజేఐఈటీ ప్రిన్సిపాల్ డా.సీడీ.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.చెన్నకేశవరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు టి.కృష్ణ, జి.సుధీర్, ఏ నరేశ్, డీఎన్.వసుంధర, రఘురామ్ పాల్గొన్నారు.
- దుండిగల్

విరాళం..అభినందనీయం

రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 7 : కూకట్‌పల్లి రామాలయ అభివృద్ధికి విరాళం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం రామాలయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో కలిసి పూజలు చేశారు. గోదావరి వెండి ద్వారానికి ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, ధరణి దంపతులు రూ.25 లక్షలు, మహాలక్ష్మి వెండి ద్వారానికి తన మిత్రుడు యలమంచలి రాధాకృష్ణ, ఝాన్సీ దంపతులు రూ.25 లక్షలు అందించినట్లు తెలిపారు. ఇప్పటికే రాధాకృష్ణ రూ. 30 లక్షలు విరాళంగా అందించారన్నారు. కార్యక్రమంలో దాత యలమంచలి రాధాకృష్ణ, కార్పొరేటర్లు పగుడాల శిరీష, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసీ, కమిటీ సభ్యులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, దుండిగల్ మండల రెవెన్యూ అధికారులతో కలిసి అందజేశారు.
- కుత్బుల్లాపూర్

కాలనీ సమస్యలకు పరిష్కారం

హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సోమవారం పర్యటించారు. ఈ కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కాలనీల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు , డ్రైనేజీ, రహదారుల వంటి మౌలిక వసతులను కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్ పేర్కొన్నారు.
- మియాపూర్

'సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలేశారు'

షాపూర్‌నగర్‌లోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

దుండిగల్, అక్టోబర్ 7 : సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలేశారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తా సమీపంలోని షాపూర్‌నగర్‌లో, బాలానగర్ – నర్సాపూర్ ప్రధాన రహదారిలో రూ.3.5కోట్ల వ్యయంతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని సోమవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోట్లాది రూపాయల నిధులతో నగర వ్యాప్తంగా ఇటువంటి 54 పాదచారుల వంతెనల నిర్మాణం చేపట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రికి హైదరాబాద్ అంటే 'మూసీ' మాత్రమే కనపడుతుందని, గడిచిన 10 నెలల్లో సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూలుస్తూ పాలనను గాలికి వదిలేసారని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే బాలానగర్ ఫ్లై ఓవర్‌ను కోట్లాది రూపాయలతో నిర్మించినట్లు తెలిపారు. నగరానికి నార్త్ సిటీగా ఉన్న కుత్బుల్లాపూర్‌కు మెట్రోను విస్తరించాలని, ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్‌కు మెట్రోను విస్తరించడంతో పాటు మరో మార్గంలో భరత్‌నగర్ నుంచి బాలానగర్ చౌరస్తా, చింతల్, జీడిమెట్ల, సూరారం మీదుగా గండి మైసమ్మ వరకు విస్తరణ పనులను చేపట్టాలన్నారు. లేకపోతే మెట్రో సాధన సమితితో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, వివిధ డివిజన్ల అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం..అభివృద్ధే లక్ష్యం

సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్‌లో సోమవారం డివిజన్‌లోని పలు కాలనీల్లో రూ. 5 కోట్ల 1 లక్షా 30 వేల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
- మాదాపూర్

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని పీఏసీ చైర్మన్ గాంధీ పిలుపునిచ్చారు. చందానగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో పీసీఐ గ్లోబల్ ఎన్‌జీవో సంస్థ సీఎస్ఆర్ కింద రూ. 4 లక్షలు, బ్యాంకు సాయం రూ. 4 లక్షలు మొత్తం 8 లక్షలతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డీసీ మోహన్‌రెడ్డి , కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, పీవో ఉషారాణితో కలిసి సోమవారం ప్రారంభించారు. పీసీఐ ఇండియా గ్లోబల్ ఎన్‌జీవో వ్యవస్థాపకులు ఎబినేజర్ పాల్గొన్నారు.
- మియాపూర్

దుండిగల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో బతుకమ్మ వేడుకలు సోమవారం నిర్వహించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు వేడుకలలో పాల్గొన్నారు.
- మియాపూర్

ప్రభుత్వభూమిలో సీసీరోడ్డు తొలగింపు

దుండిగల్, అక్టోబర్ 7 : ప్రభుత్వభూమిలో నిర్మించిన సీసీ రోడ్డును అధికారులు తొలగించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ.పోచంపల్లి, బౌరంపేట్ సరిహద్దులో త్రిపుర ల్యాండ్‌మార్క్ నిర్మాణ సంస్థ ల్యాండ్ మార్క్ – 5 పేరిట వెంచర్ ఏర్పాటు చేసి విల్లాలు నిర్మిస్తుంది. అప్రోచ్‌రోడ్డు లేకపోవడంతో సంస్థ గుట్టుచప్పుడు కాకుండా, రాత్రికి రాత్రి సర్వే నం. 200/1లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి డీ.పోచంపల్లిలోని మల్లన్నగుడి నుంచి 40 ఫీట్ల వెడల్పు, 70 మీ. పొడవుతో వెంచర్ సమీపం వరకు సీసీ రోడ్డును నిర్మించారు. ప్రభుత్వభూమితో పాటు శ్మశానవాటికను ఆక్రమించి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు సీసీ రోడ్డును జేసీబీతో సోమవారం తొలగించారు. తొలగింపు కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

బాలానగర్, అక్టోబర్ 7 : చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతిచెందిన ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం..ఐడీపీఎల్ సమీపంలో ఇందిరానగర్‌లో ఉండే బొగ్గులపల్లి చంటిరెడ్డి (28) వాటర్‌ప్రూఫ్ పని చేస్తుంటాడు. ఆదివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బాలానగర్‌కు తన హోండాఆక్టివా (టీఎస్ 31డి 3423) పై వస్తుండగా నైఫర్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన ఏపీ 29 యు 1613 డీసీఎం ఢీ కొట్టింది. అతడికి తీవ్ర గాయాలయ్యాయి. గాంధీ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

వంటమనిషి అదృశ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 7 : వంటమనిషి అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్‌పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసలు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి, ద్వారకా తిరుమల మండలం, చింతపల్లికి చెందిన రత్నకుమారి కేపీహెచ్‌బీ కాలనీలో ఫుడ్‌కోర్టు నిర్వహిస్తున్నది. మేడికొండ నర్సింహులు వంటమనిషిగా పనిచేస్తూ బాయ్స్‌హాస్టల్‌లో ఉంటున్నాడు. నర్సింహులు ఈ నెల 13 నుంచి పనికి రావడం లేదు. మొబైల్ స్విచ్‌ఆఫ్ వస్తున్నది. హాస్టల్, స్వగ్రామంలో విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

PUBLIC NOTICE

The General public is hereby informed that my client Sri Praveen Ratan S/o Late. Ratan Mahender R/o Attapur, are intended to purchase all that house No. 4-32-143, on plot No.A-197, in survey No.336, admeasuring 112.00 Sq. yards, situated at Allwyn Employees Housing Colony, Kukatpally, Medchal Malkajgiri District, from Sri G. Ramesh S/o Late. G. Gyaneshwar Rao, R/o No.4-32-143, on plot No.A-197, in survey No.336, admeasuring 112.00 Sq. yards, situated at Allwyn Employees Housing Colony, Kukatpally, Medchal Malkajgiri District, T.S., and if any person(s) have any claim, right, title or interest over the above said property, they can contact the undersigned with all relevant documents within (14) days from the date of this notice or else my client will proceed to complete the sale transaction by execution of registered sale deed and thereafter any objection or claim whatsoever in nature shall be deemed as waived off.

Sd/- **M/s. SUKHRAJ**
Advocates
H.No.12-1-274, Asif Nagar,
Kummarwadi, Hyderabad.
Cell No. 09177019888